## కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేసినందుకు దన్యవాదాలు

### మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త** కండ్లకోయలో టిపిసిసి అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన కాంగ్రెస్ బహిరంగను విజయవంతం చేసిన కాంగ్రెస్ నాయకులు, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ దన్యవాదాలు తెలిపారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులకు, పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులకు బహిరంగ విజయవంతం చేసిన అందరికి ఆయన దన్యవాదాలు తెలియజేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల, మున్సిపాల్టీల, కార్పోరేషన్ల పార్టీల నాయకులు, ప్రజాప్రతినిదులకు తోటకూర వజ్రేశ్‌యాదవ్ సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభను విజయవంతం చేసినందుకు అందరికి దన్యవాదాలు తెలిపారు. పార్టీలో కష్టపడ్డ వారికి మంచి గుర్తింపు ఉంటుందని ఏర్పాట్లకు సహకరించిన నాయకులందరికి తోటకూర వజ్రేశ్‌యాదవ్ దన్యవాదాలు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

### మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**షాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆది వారం హైతాబాద్, నాన్‌దార్‌ఖాన్‌పేట్, లింగారెడ్డిగూడ, సాయిరెడ్డి గూడ, పెద వేడ్ గ్రామాలకు చెందిన యువకులు పెద్ద ఎత్తున్న బీజేపీలో చేరారు.వారికి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రపంచం మొత్తం భారత్‌వైపు చూస్తుందని, దేశ ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల్లో చేరింద న్నారు. సర్వేలన్ని మళ్ళి మోడీ సర్కారే వస్తుందని తెలిపాయన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే 400స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, మెండల పార్టీ అధ్యక్షుడు కిరణ్, నాయకులు రాము, మహేందర్, కృష్ణాచారి, రాజీవ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, రవిగౌడ్, జనార్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నారాయణ, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ఘనంగా విమాన రథోత్సవం

## కీసరగుట్టలో స్వామివారికి ఘనంగా వసంతోత్సవం

**కీసర,మార్చి10,ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీ భవానీ రామ లింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐద వరోజైన ఆదివారం స్వామివారికి మహన్యాన పూర్వక రుద్రాభిషేకం,సామూహిక అభిషేకాలు (కళ్యాణమండపంలో) అన్నాభిషేకం ప్రదోషకాల పూజ,హారతి,మంత్రపుష్పం,రాత్రి 8 గంటలకు వసంతోత్సవం తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు దర్శనం అనంతరం ఆలయ రాజగోపురానికి ఎదురుగా ఉన్న శివలింగాలకు అభిషేకాలు,పూజలు నిర్వహించారు. మరోపక్క యాగశాలలో హోమాన్ని టిటిడి వేదపాఠశాల వేదపండితులు గణపతిశర్గ.వేద విద్యార్ధులతో కలిసి నిర్వహించారు.

**ఘనంగా స్వామివారి విమాన రథోత్సవం**

కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి స్వామివారికి విమాన రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ రథానికి పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు.తెల్లతామర కొలను వారకు కొనసాగిన రథోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకు ముందు టిటిడి వేద విద్యార్ధులు రథాంగ హోమం, దిష్టికుంభ పూజలు నిర్వహించారు.

## జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు పి.హరీశ్‌రెడ్డి బిజెపికి రాజీనామా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా బిజెపి అర్బన్ అధ్యక్షులు పి.హరీశ్‌రెడ్డి తన పదవికి, బిజెపి సభ్యత్వానికి కూడ రాజీనామా చేశారు. ఆదివారం ఆయన తన జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి బిజెపి సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు,కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డికి రాజీనామా పత్రాన్ని పంపినట్లు పి.హరీశ్‌రెడ్డి పేర్కొన్నారు. బిజెపిలో గత 30ఏళ్లుగా పార్టీలో పనిచేశానని, జిల్లా అధ్యక్షులుగా రెండు పర్యాయాలు అవకాశాలు కల్పించారని అన్నారు. భవిషత్‌లో గోమాత సేవలో పాల్గొంటానని, తాను పదవి నుంచి, పార్టీ నుంచి తప్పు కోవటానికి గల కారణాలను సమయం వచ్చినపుడు తెలియజేస్తానని పి.హరీశ్‌రెడ్డి రాజీనామా పత్రంలో పేర్కొన్నారు.

## భూమి రికార్డు కోసం ఆర్మీ జవాన్ వద్ద 30 వేలు వసూలు

### రూ.40వేలు ఇస్తేనే రికార్డులు ఇస్తామన్న సిబ్బంది

**కొందుర్గు, మార్చి 10, (ప్రభాతవార్త) :** దేశ సరిహద్దులో కాపాల ఉండే సైనికుడు తన స్వంత భూమి రికార్డు కోసం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లితే రికార్డు అసిస్టెంట్ మరో ప్రైవేటు వ్యక్తితో కలిసి 30 వేలు డబ్బులను తీసుకున్న సంఘ టన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే... కొందుర్గు మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్ గ్రామానికి చెందిన ఆశోక్‌రెడినడ అనే వ్యక్తి ఆర్మీ సైనికుడిగా విధులు నిర్వ ర్తిస్తూ ఇటీవల స్వగ్రామానికి వచ్చి తన వ్యవసాయ పొలానికి సంబంధించిన పాత రికార్డు కావాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఎంతకు రికార్డు ఇవ్వకపోవడంతో రికార్డు అసిస్టెంట్ బాల్‌రాజ్, కార్యాలయంలో విధులు నిర్వర్తించే ప్రైవేటు వ్యక్తి హేమంత్‌కుమా ర్‌లను సంప్రదించగా వారు రూ.40వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను ఆర్మీ జవాన్‌ను అని చెప్పిన ఎవ్వరైతే మాకెంట్ మాకు రికార్డు కావాలంటే మాకు డబ్బులు ఇవ్వవల్సిందే మేము మా సార్లకు ఇవ్వాలని తేల్చి చెప్పటంతో విధిలేని పరిస్థితులలో ఆ జవాన్ 30 వేలు ఇచ్చి రికార్డు పొందినట్లు అతను విడుదల చేసిన విడియోలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ లంచం కోసం ప్రజలను వేదిస్తున్న సిబ్బందిపై కార్యాలయంలో ఎలాంటి పోస్టు లెకపోయిన విధులు నిర్వర్తిస్తున్న హేమంత్‌కుమార్‌లపై చర్యలు తీసుకోవాలని ఆ జవాన్ వీడియో ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుకున్నారు.

**వీడియో ప్రకారం ఉన్నతాధికారులకు సిబ్బందిపై ఫిర్యాదు చేస్తా**

ఆర్మీ జవాన్ విడియోలో చెప్పన గ్రామ డిప్యూటీ తహసీల్దార్ నా మాల కృష్ణ, రెవెన్యూ రికార్డు అసిస్టెంట్ బాల్‌రాజ్‌లపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానిక తహసీల్దార్ రమేష్‌కుమార్ విలేకరులకు తెలిపారు. అసలు ప్రైవేటు వ్యక్తి హేమంత్ కుమార్ రెవెన్యూ రికార్డుల గదిలో ఎందుకు పనిచేస్తాడని విలేకరులు ప్రశ్నించగా తహసీల్దార్ రమేష్‌కుమార్ సరైన సమాధానం చెప్పలేక మాట దాటవేశారు.

**తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిని బదిలీ చేయాలి**

స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అవినీతికి పాల్పడిన సిబ్బందిపై చర్య తీసుకొని మిగతా సిబ్బందిని వెంటనే బదిలీ చేసి కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలని మండల ప్రజలు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.





మహిళలతో ముఖాముఖిగా మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి,పాల్గొన్న స్పీకర్, మంత్రులు,జడ్పీచైర్మన్,ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు (ఫైల్)

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యం

## సిఎం ముఖాముఖితో ఎస్‌హెచ్‌జి మహిళల్లో సంతోషం

## ఉత్తేజాన్నిచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త**

మహిళా సంఘాలతో జరిగిన సిఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి కార్యక్రమం (స్వయం సహాయక సంఘాల మహిళలు) మహిళలను మరింత ఉత్తేజ పరిచింది. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యతను లభిస్తుందని, స్వయం సహాయక మహిళా సంఘాల వారు లక్షాదికారుల నుంచి కోటీశ్వరులను చేసే దిశగ ప్రభుత్వం కృషి చేస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేయటం మహిళల్లో మరింత ఉత్సాహంను నింపింది. మేడ్చల్ జిల్లా మహిళా ఎస్‌హెచ్‌జి సంఘాలకు 306 కోట్ల 12లక్షల బ్యాంకు లింకేజీల చెక్కును సిఎం రేవంత్‌రెడ్డి అందజేశారు.దీనికి ముందుగా మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలోని కండ్లకోయలో ప్యారడైజ్ నుంచి బోయినిపల్లి డైయిరీఫామ్ వరకు 1580కోట్లతో నిర్మించే ఎలివేటెడ్ డబల్ డక్కర్ కారిడార్ నిర్మాణంకు సిఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయటం జరిగింది. ఆ తరువాత మేడ్చల్ జిల్లా మహిళా స్వయం సహాయక సంఘాల వారు ఏర్పాటు చేసిన వివిధరకాల ఆహారపధార్థాలు, వస్తువుల (స్టాల్స్)ను సిఎం పరిశీలించారు.మహిళలతో జీవన విధానం, మహిళల్లో మార్పులు కుటుంబాల ఆర్థిక పరిస్థితులు పలు విషయాలపై వారితో సిఎం ముఖాముఖిగా మహిళలతో మాట్లాడారు. పలువురు మహిళలు మహిళా సంఘాల ద్వారా ఆర్థికంగ బలపడినట్లు, పిల్లలను కూడ డిగ్రీ, బిటెక్ చదివిస్తున్నామని పలువురు మహిళలు పేర్కొనటంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గతంలో బ్యాంకుల చుట్టూ తాము రుణాల కోసం తిరిగే వారమని, ఇపుడు మహిళా సంఘాలకు రుణాలు ఇస్తామని బ్యాంకర్లు తిరుగుతున్నారని పేర్కొనటంతో సిఎం సంతోషం వ్యక్తం చేసి మహిళా సంఘాలే బ్యాంకులుగ రాణిస్తున్నారని సిఎం ప్రశంసించారు. సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆయన మహిళలకు సూచించారు. ఈ నెల 11న ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరునే పంపిణీ అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. 12న పేరెడ్ గ్రౌండ్‌లో లక్ష మంది మహిళలతో మహిళా శక్తిని చాటటానికే భారీ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలు సంఘాల ద్వారా పొదుపు, రుణాలు పొందుతూ జీవన విధానాలు మార్పు వస్తున్నట్లు ప్రస్తుతం లక్షల్లో ఉన్నారని, ఇక రానున్న రోజుల్లో కోటీశ్వరులుగా మహిళా సంఘాలు రాణించనున్నాయని అన్నారు. సున్నా వడ్డీతో రుణాలు త్వరలోనే అమలు చేస్తామన్నారు. స్కూల్ పిల్లల బట్టలు కుట్టటానికి కూడ మహిళా సంఘాల వారికే అవకాశం ఇస్తామన్నారు. సోలార్ ప్యానల్స్ పెట్టటానికి ప్రభుత్వానికే విద్యుత్‌ను సోలార్ ద్వారా విక్రయించే దిశగ ప్యానల్స్ పెట్టటానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిందని, ఆరోగ్యశ్రీ 5లక్షల నుంచి 10లక్షలకు పెంచి అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 500రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ జరుగుతుందని అన్నారు. ఉచిత విద్యుత్ 200 యూనిట్స్ లోపు వారికి ఇళ్లకు సౌకర్యం కల్పించి అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సిహెచ్ మల్లారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి,ప్రభుత్వ సలహాదారు వేం నరేం దర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర ఉన్నతాధికారులు దానకిషోర్, ఉన్నతాధికారులు ఆమ్రపాలి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, డిఆర్‌డిఓ సాంబశివరావు, పలువురు రాష్ట్ర, జిల్లా అధికారులు, జిహెచ్‌ఎంసి, హుడా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు చెక్కును అందజేసిన సిఎం రేవంత్‌రెడ్డి, పాల్గొన్న స్పీకర్, మంత్రులు,ఎమ్మెల్యేలు (ఫైల్)

# మేడ్చల్ బిఆర్ఎస్ శ్రేణులలో అయోమయం..?

### మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి స్పష్టతపై ఉత్కంఠ..

### బిఆర్ఎస్‌లో ఉంటారా..పార్టీ వీడుతారా..?

### రానున్న ఎంపి ఎన్నికలతో సందిగ్ధత..

### పార్టీ మారేందుకు సిద్ధమవుతున్న కొందరు గులాబీ శ్రేణులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త**

మేడ్చల్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణులు చాలా మంది నాయకులు అయోమయంలో పడ్డారు. పార్టీలో ఉండాలా..పార్టీ మారాలా అనే యోచనలో పలువురు గులాబి నాయకులు ఉన్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటం, బిఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీగ మారటం తెలిసిందే. ఇక మేడ్చల్ నియోజకవర్గం విషయంలో మా త్రం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ మేడ్చల్ ఎమ్మెల్యేగా మాత్రం మాజీ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి(బిఆర్ఎస్) ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగింది. అయితే రాష్ట్రంలో అధికారంలో లేనప్పటికీ గత రెండు నెలల వరకు బిఆర్ఎస్ శ్రేణులను రానున్న పార్లమెంట్ ఎన్నికల కోసం సిద్దం చేయ టానికి బిఆర్ఎస్ శ్రేణులతో సమావేశాలు సభలు నియోజకవరగనంలోని అన్ని ప్రాంతాల్లో నిర్వహించి బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అండగ ఉంటుందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి భరోసా ఇవ్వటం జరిగింది. ఇటీవల జరుగుతున్న పరిణామాలతో కొంత మేరకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బిఆర్ఎస్ శ్రేణుల విషయంలో పట్టిపట్టనట్లు ఉం టున్నారని, మున్సిపల్ కార్పోరేషన్ల, ము న్సిపాల్టీల అవిశ్వాస విషయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పట్టిపట్ట నట్లుగ ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా స్పష్టం అయింది. అయితే మీ పదవులు మీరే కాపాడుకోవాలని ఎవరికి వారే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు సమాచారం. అయితే జవహ ర్‌నగర్ మేయర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మాణం నెగ్గటంతో మేయర్ కావ్య తన పద విని కోల్పోవలసి వచ్చిందని చెప్పవచ్చు. అవిశ్వాసం పెట్టిన కార్పోరేటర్లు నెగ్గి రెబల్ వర్గం క్యాంపులకు తిరిగి వెళ్లినట్లు సమాచారం. ఇక తూంకుంట, నాగారం మున్సి పాల్టీలో చైర్మన్,వైస్‌చైర్మన్ల పెట్టిన అవిశ్వాస తీర్మాణాలు పెట్టినప్పటికీ అవిశ్వాసం పెట్టిన సభ్యులు ఎవరు కూడ హాజరు కాకపోవటంతో వీగిపోవటంతో యధావిధిగ ఉన్న వారే చైర్మన్‌గా, వైస్‌చైర్మన్‌లు కొనసాగటం జరుగుతుంది.

ఈ విషయంలోనూ ఎవరివారే నిర్ణయం తీసుకున్నట్లు మేడ్చల్ ఎమ్మెల్యే ఈ విషయంలోనూ పెద్దగ పట్టించుకోలేదని విశ్వసనీయ సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండ టం, అదే మేడ్చల్‌లో, మల్కాజ్‌గిరిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా మల్లారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డిలు ఇరువురు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండటంతో వారికి సంబంధించిన విద్యాసంస్థలు, కాలేజీలలో అక్రమ కబ్జాలు, అక్రమ నిర్మాణాలు జరిగాయన్న పేరుతో కూల్చివేతలకు ప్రభుత్వం అధికారులు దిగటంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా ఉన్న వారు ఏమి చేయలేని పరిస్థితిలో ఉండి కోర్టును ఆశ్రయించిన ట్లు తెలుస్తుంది. అయితే మాజీ మంత్రి మల్లారెడ్డి కాలేజీలో రోడ్డు కూల్చివేతలు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి కాలేజీల్లో భవనాల కూల్చివేతలు జరగటంతో వారు టెన్షన్‌లో ఉన్నట్లు చెప్పవచ్చు. మరీ మల్కాజ్‌గిరి ఎంపి సీటుకు బిఆర్ఎస్ టికెట్‌ను తన కుమారుడు భద్రారెడ్డికి ఇవ్వాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బిఆర్ ఎస్ అధ్యక్షులు మాజీ సిఎం కెసిఆర్‌ను అడిగిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల జరుగుతున్న పరిణామాలతో తాము మల్కాజ్‌గిరి ఎంపి సీటుకు పోటీ చేయటం లేదని ఎవరికి ఇచ్చినా మద్దతు తెలిపి గెలిపిస్తామని మాజీ సిఎం కెసిఆర్‌కు, మాజీ మంత్రి కెటిఆర్‌లను కలిసి చెప్పినట్లు సమాచారం. అయితే ఇటీవలనే మేడ్చల్ ఎమ్మె ల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం కూడ జరిగింది. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసినట్లు, అయితే పార్టీలో చేరిక కోసం కాదని, కూల్చివేతలపై మాట్లాడినట్లు పార్టీలోనే ఉంటామని ఆ ఎమ్మెల్యేలు వారికి చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఎంపి సీటుకు మాత్రం పోటీ చేయమని అనటంతో ముందుగా అడిగి వెనక్కి తగ్గటంతో, ఎప్పటికైనా పార్టీలు మారవచ్చన్న చర్చలు కూడ జరుగుతున్నట్లు సమాచారం. అయితే ముందుగా వారు బిజెపిలో ప్రయత్నం చేశారని, మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి టికెట్ మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు ఖరారు కావటంతో వారు విరమించుకున్నట్లు ప్రచారం జరిగింది. ఇక కాంగ్రెస్‌లోనూ మేడ్చల్, మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పలువురు మాజీ ఎమ్మెల్యేలు కూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యేల రాకను వ్యతిరేకిస్తు న్నట్లు, అడ్డుకుంటున్నట్లు పార్టీ నాయకుల తీరును పరిశీలిస్తే స్పష్టం అవుతుంది.

ఈ విషయం మాత్రం మేడ్చల్ నియోజకవర్గంలో చర్చనీయాంశంగ మారింది. ఇక బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లో మాత్రం అయోమయం వెంటాడుతూనే ఉందని చెప్పవచ్చు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తాను పార్టీ మారటం లేదని అంటున్నప్పటికీ త్వరలోనే పార్టీ మారవచ్చుని జోరుగా ప్రచారం మాత్రం జరుగుతుండటంతో ఈ విషయం మరోసారి చర్చనీ యాంశంగ మా రింది. కండ్లకోయలో జరిగిన కాంగ్రెస్ బహిరంగసభలోనూ పార్టీ నాయకుల్లోనూ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పార్టీ మారటానికి ప్రయత్నాలు చేస్తు న్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా ఈ విషయం మరింత వెలుగుచూస్తుంది. అయితే బిఆర్ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయ కులు కాంగ్రెస్‌లో కొందరు, బిజెపిలో కొం దరు చేరటానికి ఏర్పాట్లు చేసుకుం టున్నారని చెప్పవచ్చు. ఇక నైనా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి బిఆర్ఎస్ శ్రేణులకు ఓ స్పష్టత ఇవ్వకుంటే మాత్రం పార్టీ కేడర్ అయోమయంలో ఉంటూ బిఆర్ఎస్ నుంచి పార్టీ మారే యోచనలో పలువురు ఉన్నట్లు తెలుస్తుంది. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పార్టీపై స్పష్టత ఇవ్వకుంటే మాత్రం త్వరలోనే బిఆర్ఎస్ శ్రేణులు చాలా మంది పార్టీ వీడవచ్చని పార్టీ వర్గాల నుంచి సమాచారం. మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణులు డైలామాలో ఉన్నట్లు, ప్రస్తుతం మాత్రం మేడ్చల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అండగ ఉంటారా..పార్టీ మారుతారా అనేది స్పష్టత ఇచ్చే వరకు బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠత కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కొందరు బిఆర్ఎస్ నాయకులు పార్టీ మారటానికి సిద్ధం అవుతున్నట్లు స్పష్టం అవుతుంది.



మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి



కొడంగల్‌లో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

## ఎన్నికల్లో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### కేంద్ర బలగాల కవాతులో డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

**కొడంగల్,మార్చి 10ప్రభాతవార్త**

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి అన్నారు.ఆదివారం కొడంగల్ పట్టణంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు.వినాయక్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా నుంచి పోలీస్‌స్టేషన్ వరకు కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో డిఎస్పీ మాట్లాడుతు భారతదేశంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిదని,తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునేందుకు రాజ్యాంగం ఓటుహక్కు కల్పించిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ఎలాంటి భయందోళలు లేకుండా తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునేందుకు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.పార్లమెంట్ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా అలాగే ప్రజల్లో నెలకొన్న భయాన్ని పోగోట్టేందుకు కవాతు నిర్వహించినట్లు చెప్పారు.అనంతరం పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు.కాలనీలో పలు వాహనాలను తనిఖీలు చేపట్టి వాహనాలకు సంభందించిన దృవపత్రాలు లేని వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతు అసాంఘీక శక్తుల అటకట్టించేందుకు కార్డన్ సర్చ్ చేపట్టినట్లు తెలిపారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా తచాచడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.కార్యక్రమంలో సీఐ శ్రీధర్‌రెడ్డి, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ ఎస్సైలు భరత్‌రెడ్డి,శ్రీశైలం, రవూఫ్‌లతో పాటు ఆయా పోలీస్‌స్టేషన్ల పోలీసులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి

## మహిళలు తమ ఆధిక్యాన్ని గుర్తించడం లేదు

- కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి



పురస్కారాలను అందిస్తున్న మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి

**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:**
మహిళలు తరతరాలుగా పురుషులకన్నా ఆధిక్యంగా ఉన్న కానీ వారికి వారు గుర్తించుకోవటం లేదని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో కళాదర్బార్ ప్రముఖ సాంస్కృతిక సంస్థ అధినేత పొత్తూరి రంగారావు నిర్వహణలో మహిళా దినోత్సవం సందర్భంగా భిన్నరంగాలకు చెందిన మహిళలకు ఝాన్సీ లక్ష్మీభాయ్ నారీ శక్తి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ వేణుగోపాలాచారి హాజరై సంగీత రంగంలో పర్ణిక, సినీరంగంలో సబిత, సాహిత్యరంగంలో శశిబాల, ఆరోగ్యం గంలో సాయిసుధ, ఐటి రంగంలో నాగజ్యోతి, వైద్యరంగంలో డాక్టర్ అనూరాధ, వ్యాపార రంగంలో సౌమ్యచందలకు అందించి గౌరవించారు. అనంతరం వేణుగోపాలాచారి మాట్లాడుతూ అక్కడక్కడ మహిళలపై ఆకృత్యాలు జరుగుతున్నాయని, వాటిని మహిళా సంఘాలు ధీటుగా ఎదుర్కొంటున్నాయి కానీ మహిళలు మరింత సంఘటితం కావాల్సి ఉందన్నారు. ప్రముఖ నాట్యగురువు సోమనాథ్, సినీనిర్మాత ఆర్.వెంకటేశ్వరరావు, కళ రఫీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి తొలుత త్రినాథరావు, చింతలపాటి సురేశ్, అనూష, శ్రీదేవి పాడిన పాటలు అందరిని అలరించాయి.

## ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త అన్నారు. ఆదివారం చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్త ఆధ్వర్యంలో స్థానిక వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో అన్నదాతలు ప్రొద్దుటూరి నరసింహారావు, సహదాతలు చేపూరి లక్ష్మణ్, చేపూరి బాలకృష్ణ, మల్యావంపు సురేందర్, సంఘం ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, కోశాధికారి సిహెచ్.శ్రీనివాస్, అదనపు కార్యదర్శి ఏ.బాల కుమార్, ప్రాజెక్టు చైర్మన్ టి.రవీందర్‌గుప్త, గుడిశెట్టి శంకరయ్య, సభ్యులు పల్లెర్ల రమేశ్,శుభమస్తు శ్రీనివాస్, న్యాయవాది వెంకట సుబయ్య, కెవివి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అన్ని దానాల లోకంటే అన్నదానం గొప్పదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంఘం సభ్యులు చురుగ్గా పాల్గొనాలన్నారు.

**జైజవాన్ జైకిసాన్ జై కళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'కల్చరల్ ఫెస్ట్'**
**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:** జైజవాన్ జైకిసాన్ జై కళాకార్ ఆర్గనైజేషన్, ఏబీసీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'కల్చరల్ ఫెస్ట్' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత రమణరావు వివరించారు. శాస్త్రీయ సంగీతం, శాస్త్రీయ నృత్యం, జానపద సంగీతం, జానపద నృత్యం, మిమిక్రి, మోనో యాక్షన్, మేజిక్, వేదిక్ మ్యాథమేటిక్స్, అబాకస్, యోగా తదితర అంశాలతో ఈ కార్యక్రమం ఉంటుందని, ఏప్రిల్ 20న ఈ కార్యక్రమాన్ని నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించి పోటీలో గెలుపొందిన వారికి కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తరఫున సర్టిఫికెట్లు ప్రదానం చేస్తామని, ఈ అంశాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొనదలచిన వారు 7842278899 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చని, మార్చి 25లోగా దరఖాస్తులు అందించాలని సూచించారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే వివేకానంద



ఎమ్మెల్యేను కలిసిన స్థానికులు

**పేట్ బషీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. గత పదేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని కాలనీలని మరింత వేగవంతంగా అభివృద్ధి చేయాలని కోరుతూ, కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అదేవిధంగా కాలనీలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూస్తానని ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : డిప్యూటీ మేయర్



మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్

**నిజాంపేట్, మార్చి 10, ప్రభాతవార్త**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ సప్తపది ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వలసాని భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ్ ధనరాజ్ యాదవ్‌లు ముఖ్య అతిథు లుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళ లందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళ లు అన్ని రంగాలలో రాణిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా ఎన్నో రంగాల్లో విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గురుడు శ్రీలత, సుజాత రెడ్డి, వాణి, రాజేశ్వరి, నాగలక్ష్మి, నళిని, అరుణమల్లి, మాధవి, పద్మ, శిరీష, శోభ, సరళ, కుమారి, రేఖరా జు తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి వేటూరి ప్రభాకరశాస్త్రి : ఉప్పల శ్రీనివాస్‌గుప్త



ప్రసంగిస్తున్న పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:**
బహుముఖ ప్రజ్ఞాశాలి వేటూరి ప్రభాకరశాస్త్రి అని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త, కవి, రచయిత, విమర్శకులు వేటూరిప్రభాకర శాస్త్రి యాదిలో కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త హాజరై వేటూరి ప్రభాకరశాస్త్రిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రసంగించారు. కవిగా,చరిత్ర, శాసన పరిశోధకుడిగా, రేడియో నాటక రచయితగా ,ప్రాచీనాంధ్ర సంకలన ప్రచారణకర్తగా ఆయనతనదైన ముద్ర వేశారన్నారు. చరిత్రలో లభ్యమవుతున్న మొట్టమొదటి తెలుగు పదము 'నాగబు' ప్రభాకరశాస్త్రి కనుగొన్నదేనని అన్నారు. 'కలికి చిలుక', 'కడుపు తీపు', 'దివ్యదర్శనం', 'ముణ్ణాళ్ల ముచ్చట', 'కపోతకథ' వంటి ఖండకావ్యాలను రచించారన్నారు. సాహిత్యచరిత్ర ఆ జాతి మనోవికాస వైభవానికి చిహ్నంగా నిలుస్తుందన్నారు.ప్రభాకరశాస్త్రి తెలుగులో అనేక కావ్యాలు రచించడంతో పాటు అనువాదాలు, వివరణా గ్రంథాలు రచించారని, ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో అనేక తెలుగు గ్రంథాలను చారిత్రకాధారాలతో సవివరంగా పరిష్కరించి ప్రకటించిన గొప్పవ్యక్తి వేటూరి ప్రభాకరశాస్త్రి అని అన్నారు. వేటూరి ప్రభాకరశాస్త్రి వంటి వ్యక్తులు ప్రపంచ సాహితీ చరిత్రకు ప్రకాశం వంటి వారని, ఆయన మేధావి కంటే, తెలుగు భాషా, చారిత్రక సాహిత్య నిర్మాణానికి అక్షరాలు మోసిన 'కూలి' అని అన్నారు. విమర్శనా వ్యాస రచనకు ఆద్యుడు వేటూరి ప్రభాకరశాస్త్రి అని, 12వ ఏటనే పరభాషలో కవితా సుమాలు వెదజల్లారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు జయసూర్య, గానసభ కార్యవర్గసభ్యురాలు గుండవరపు గీతాదేవి, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి : టీఎస్‌యూటిఎఫ్



టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశాలలో ప్రసంగిస్తున్న అధ్యక్షులు కే.జంగయ్య

**ముషీరాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:**
న్యాయపరమైన చిక్కులను తొలగించి, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్రకమిటీ నేతలు డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ విస్తృతస్థాయి సమావేశాలలో భాగంగా ఆదివారం దోమలగూడలోని కార్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు కే.జంగయ్య, చావరవి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించటంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. గత ప్రభుత్వం కన్నా విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపు స్వల్పంగా పెంచటం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) రద్దు చేస్తానని హామీ ఇచ్చారు కాబట్టి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు సామాజిక భద్రతను కల్పించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల డిఏను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని కోరారు. జీవో నెంబర్ 317 కారణంగా వేరుచేయబడి, బ్లాక్ చేయబడిన 13 జిల్లాల్లో బదిలీల కోసం ఎదురుచూస్తున్న స్పౌజ్‌లకు న్యాయం చేయాలని, పండిట్, పిఈటీల అప్గ్రేడేషన్ సమస్యను పరిష్కరించి, వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, ఉన్నత పాఠశాలలో జూనియర్, రికార్డ్ అసిస్టెంట్స్‌ని నియమించాలని, పాఠశాలల పరిశుభ్రతకై పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేశారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, చావ దుర్గాభవాని, కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, పత్రిక సంపాదకులు పి.మాణిక్‌రెడ్డి, కుటుంబసంక్షేమనిధి మరియు రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కే.సోమశేఖర్, ఎం.వెంకట్, వి.శాంతికుమారి, ఈ.గాలయ్య, ఎస్.మల్లారెడ్డి, డి.సత్యానంద్, జి.నాగమణి, కే.రవికుమార్, ఎస్.రవిప్రసాద్‌గౌడ్, అడక్‌కమిటీ కన్వీనర్ మహబూబ్‌అలీ మరియు వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిద్ర తగ్గితే పెను ప్రమాదం ... పిల్లలు,మహిళల్లోనూ నిద్రలేమి సమస్య

**బేగంపేట మార్చి 10,ప్రభాతవార్త**
మంచి నిద్ర అనేది మన భౌతిక,శారీరక ఆరోగ్యానికి చాలా ముఖ్యం అని,అది ఏమాత్రం తగ్గినా చాలా ప్రమాదాలు పొంచి ఉంటాయని డాక్టర్ బి.భాస్కరరావు అన్నారు.ఆదివారం సికింద్రాబాద్ పరిధిలోని ఓ ప్రయివేటు అస్పత్రిలో నిద్రపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మొత్తం జీవిత కాలంలో మూడోవంతు భాగం నిద్రలోనే గడిపేస్తామన్న విషయం చాలా మందికి తెలియదన్నారు.మన జ్ఞాపకశక్తి,మూడ్ బాగుండటానికి,జీవక్రియలు సరిగా సాగడానికి ,జీర్ణవ్యవస్థ సక్రమంగా ఉండేందుకు, రోగనిరోధక శక్తి తగినంతగా ఉండేలా చూడటానికి కూడా నిద్రే కీలకమన్నారు. పల్మనాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణకు స్లీప్ స్పెషలిస్ట్ ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ వి.వి.రమణ ప్రసాద్ నేతృత్వం వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా నిద్రకు సంబంధించిన వివిధ సమస్యల వల్ల ప్రపంచంలో దాదాపు 90కోట్ల మంది,భారతదేశంలో 10కోట్ల మంది ప్రభావితం అవుతున్నారని అన్నారు.వీటిలో ప్రధాన మైంది అబ్ స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా(ఓఎస్ఏ) పడుకున్నపుడు మధ్యమధ్యలో నిద్రాభంగం కలగడం,ఊపిరి సరిగా అందకపోవడం,దీనివల్ల పొద్దున లేచేసరికి తగినంత నిద్ర లేనట్లు అనిపించడం లాంటివి ఉంటాయన్నారు.దీనివల్ల సడెన్ కార్డియాక్ అరెస్ట్. పక్షవాతం,గుండె లయ తప్పడం,డ్రైవింగ్ చేస్తున్న సమయంలో కునుకు తీయడం వల్ల రోడ్డు ప్రమాదాలు వంటి ముప్పు ఉంటుందన్నారు.అందుకే దీనిపై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లతాశర్మ,డాక్టర్ మన్మధరావు, డా.విశాల్,డా.మహేష్, డా.జీ.వీ.లక్ష్మి, డా.చిరాలీషా,డా.క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోగుల రాజేశంను వెంటనే విడుదల చేయాలి

-స్థానిక పోలీసులకు సమాచారం లేకపోవడం విచారకరం

-ప్రొఫెసర్ హరగోపాల్



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

**చిక్కడపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:** పౌరహక్కుల సంఘం వరంగల్ జిల్లా కోశాధికారి పోగుల రాజేశంను ఛత్తీస్‌ఘఢ్ పోలీసులు ఎలాంటి సమాచారం లేకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే రాజేశంను విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. రాజేశంపైన, ఛత్తీస్‌ఘఢ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్, ఉపా చట్టాన్ని ప్రయోగించడం సరైంది కాదన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాజేశం కుటుంబ సభ్యులతో కలిసి ప్రొఫెసర్ హరగోపాల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన రాజేశం ఫిబ్రవరి 11న ఉదయం 9 గంటలకు ఛత్తీస్‌ఘఢ్ పోలీసులు రెండు వాహనాల్లో వచ్చి బలవంతంగా అరెస్టు చేసి తీసుకుపోవడం చట్టవ్యతిరేకమన్నారు. తెలంగాణ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఛత్తీస్‌ఘఢ్ పోలీసులు అరెస్టు చేయడం సరైంది కాదని, స్థానిక పోలీసులకు కూడా సమాచారం లేకుండా అరెస్టు చేయడం ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా చేస్తోందని, ఇలాంటి చర్యలను ప్రభుత్వం పున:సమీక్షించుకోవాలని, రాజేశం కుటుంబ సభ్యులు ఎక్కడకు తీసుకుపోయారనే ఆందోళన చెందుతున్నారని, కనీసం కోర్టులో కేసు వేసి అతడిని విడుదల చేసే విధంగా కూడా లేకుండా ఛత్తీస్‌ఘఢ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్న, ఉపా చట్టాన్ని ప్రయోగించడం సరైంది కాదన్నారు. పోగుల రాజేశం భార్య మల్లవ్వ మాట్లాడుతూ ఇంటికి వచ్చి దొంగల్లా తన భర్తను పోలీసులు తీసుకెళ్లారని, ఇదేమిటని ప్రశ్నిస్తే నన్ను నెట్టివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిపిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రవిచంద్ర, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, పోగుల రాజేశం కుమారుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఓబీసీల సంక్షేమాభివృద్ధి కోసం కేంద్రం నిధులు

-బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్

**చిక్కడపల్లి, మార్చి 10ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ఓబీసీల సంక్షేమాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, కార్పొరేటర్ పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్,

ఆదివారం జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో గాంధీనగర్ డివిజన్ బిజెపి ఓబీసీ సామాజిక సమ్మేళనం బిజెపి ఓబీసీ మోర్చ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, కుల సంఘాల నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు రచ్చశ్రీనివాస్, యాదవ సంఘం నేత ప్రకాశ్‌యాదవ్, మూదిరాజ్ సంఘం నుంచి బాలకృష్ణ మూదిరాజ్, రజక సంఘం నుంచి నర్సింహా, గౌడ సంఘం నుంచి విజయకుమార్‌గౌడ్, వివిధ సంఘాల నాయకులు, బిజెపి ఓబీసీ మోర్చ నేత ఉమేశ్, నాయకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ బిసిల సంక్షేమం, అభివృద్ధితో పాటు అన్నివర్గాల సంక్షేమానికి కేంద్రప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిందని, విశ్వకర్మ ద్వారా చేతివృత్తులకు చేయూతనందించిందన్నారు.దేశ సమగ్రాభివృద్ధి కొనసాగాంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి మరోసారి మోదీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. సంఘసంస్కర్త సావిత్రిభాయ్ పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## పేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ



పేద ముస్లిలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్,మార్చి 10 ప్రభాతవార్త :**
రంజాన్ మాసం సందర్భంగా నగర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మహ్మద్ మూసా ఖాశిం ఆధ్వర్యంలో ఆదివారం చార్మినార్ సమీపంలోని అలీజాకోట్లలో జరిగిన కార్యక్రమంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంఛార్జి కె.వెంకటేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ముజాహిద్ హుస్సేని,మహ్మద్ మూసా కాశిం,హైదర్ అలీ జాఫ్రీ,అనిల్,ఫిరోజ్,వసీం పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ ఆధ్వర్యంలో మారథాన్ ర్యాలీ

**యూసుఫ్‌గూడ, మార్చి 10, ప్రభాతవార్త :**
జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని కృష్ణకాంత్ పార్కు నుండి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం వరకు ఆదివారం భారత్ జోడో న్యాయ్ యాత్రకు మద్దతుగా యూత్ కాంగ్రెస్ స్పోర్ట్స్ సెల్ ఆధ్వర్యంలో మారథాన్ ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.వి.శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు. ఈ ర్యాలీలో క్రీడాకారులు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం విజేతలకు బహుమతులతో పాటు వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిందని దేశాన్ని ప్రైవేటు పరం చేసి ప్రభుత్వ ఆస్తులను గుజరాతి కంపెనీలకు అమ్మేస్తున్నారని ఆరోపించారు.రాహుల్ గాంధీ నిరుద్యోగ యువత కోసం ఐదు గ్యారెంటీలను ప్రకటించారని యూత్ కాంగ్రెస్ ఈ గ్యారెంటీలను గడపగడపకు తీసుకువెళ్ళి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌చార్జ్ అజారుద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, నిర్వాహకులు అసదుద్దీన్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌రెడ్డి, కార్పోరేటర్ రాజీవ్ రెడ్డి, రాపర్తి గోపి, ఆవేజ్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తన్ను ఖాన్‌పై ఫిర్యాదు చేసిన అధికారి

**యూసుఫ్‌గూడ, మార్చి 10, ప్రభాతవార్త :**
మధురానగర్ పరిధిలో రౌడీషీటర్ తన్ను ఖాన్ ఆగడాలు మితిమీరిపోతున్నాయంటూ బల్దియా అధికారి వాపోయారు. మధురానగర్‌లో నాలాపై ఉన్న స్లాబ్ స్థలాన్ని ఆక్రమించి అందులో మేకలు, కోళ్లు పెంచుతూ చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదే విషయమై స్థానికులు ప్రశ్నించగా తన్ను ఖాన్ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. తన్ను ఖాన్ ఆగడాలు భరించలేని బల్దియా అధికారి మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తన్ను ఖాన్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : జంపన ప్రతాప్**
**కంటోన్మెంట్,మార్చి 9 ప్రభాతవార్త:** ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్‌లోని నల్లపోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించిన సుమిత్ర నాథ్, 74వ జయంతి వేడుకలను పురస్కరించుకొని అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు అజిత్, నర్సింహ్మా, రామారావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**బేగంబజార్,మార్చి 10ప్రభాతవార్త:**
ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని తెలంగాణ భజరంగ్ సేనా ఆధ్వర్యంలో కోఠిలోని నల్లపోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరావు,సునీల్ అగర్వాల్, మనోజ్‌మోగిలాది, అభినవ్‌తివారి, అస్మిత్ అగర్వాల్,నరేష్,అనంద్‌మిశ్రా, రామేశ్వరిమిశ్రా,వీరేందర్ అస్వాతి,రాజారామ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తితో పాటు సేవా కార్యక్రమాలను అందించాలి



ప్రజాఏక్తా జాతీయ అధ్యక్షులు బోనాలశ్రీనివాస్‌గుప్తను సన్మానిస్తున్న దృశ్యం

**అఫ్జల్‌గంజ్,మార్చి10ప్రభాతవార్త:**
భక్తితోపాటు సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలను ఆదుకోవడం ఎంతో ముఖ్యమని ప్రజా ఏక్తాపార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్‌గుప్త అన్నారు .రహీంపురాలో సత్తన్నగల్లీలోఉన్న శంకర్‌జీ,హన్‌మాన్ మందిరంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా బి.శ్రీనివాస్‌గుప్తనుఆలయ కమిటి ప్రతినిధులు జి.నరేష్‌గౌడ్,బి.రాజుముదిరాజ్,కె.మోహన్‌గౌడ్‌లు శాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లను ఓడించాలి

**సైఫాబాద్, మార్చి 10 ప్రభాతవార్త:**
దేశ ప్రజలను మాయ మాటలతో మోసం చేస్తున్న బిజెపి, కా ంగ్రెస్ పార్టీలను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని లోక్‌దళ్ పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మెదక్, జహిరాబాద్, నిజామాబాదకు చెందిన శరత్‌చందర్‌రెడ్డి, నర్సి ంగ్ మాదిగ, గోవర్ధన్ ముదిరాజ్ నాయకత్వంలో అనేక మంది లోక్‌దళ్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తామే అధికారంలోకి వస్తామని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఇతర పార్టీలతో ఎందుకు పొత్తు పెట్టుకుంటున్నాయని ప్రశ్నించారు. శుష్క వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి, కార్పోరేట్, ప్రైవేటు సంస్థల కొమ్ముకాస్తున్న బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి ఆహ్వానించారు

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : అమృతారెడ్డి




మహిళలను సత్కరించిన అమృతారెడ్డి

**హైదరాబాద్, మార్చి 10 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాచిగూడలోని జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం అకాడమీ ప్రాంగణంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ అమృతారెడ్డి వివిధ రంగాలలో విశిష్ట సేవలను అందిస్తున్న మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్, మహిళా సెంట్రల్ జైల్ హైదరాబాద్ జైలర్ ఎం.జ్యోతి, కాచిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మేఘన, హైకోర్టు అడ్వకేట్ స్నేహబోగ్లే, డెంటిస్ట్ డాక్టర్ తారా రాపర్తిలను ఆమె ఈ సందర్భంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీతలు మహిళలు చట్టాలపై అవగాహన పెంపోందించుకోవాలని, అన్ని రంగాలలో రాణించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ డా.జి.ఎస్.గోపాల్‌రెడ్డి, కరాటె విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్‌షిప్స్ ప్రదానం



కార్యక్రమ గోడపత్రిని ఆవిష్కరిస్తున్న తిరుపతి, భోగరాజు, ప్రదీప్, నానిలు

**నాంపల్లి, మార్చి 10 ప్రభాతవార్త :**
శ్రీసాయి చంద్ర ఎడ్యుకేషనల్, కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 13 బుధవారం రాత్రి పలువురు వికలాంగులకు, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు మాదారి తిరుపతి, లయన్ కుసుమ భోగరాజు, నాని, ప్రదీప్‌లతో ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతిని రవీంద్రభారతిలో ఆవిష్కరించి మీడియా ప్రతినిధులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా ఈ స్కాలర్‌షిప్‌లను ప్రదానం చేస్తారని, ఈ సందర్భంగా జరిగే సాంస్కృతిక ప్రదర్శనల్లో నవరస గాయని ఆమని నేతృత్వంలో సినీసంగీత విభావరితోపాటు ఒకే ఒక్కడు వీడియో పాట ఆవిష్కరింపబడుతుందని వారు వివరించారు.

## నార్‌నౌల అగర్వాల్ సమితి సమావేశం



సమావేశంలో పాల్గొన్న సమితి ప్రతినిధులు

**చార్మినార్,మార్చి 10 ప్రభాతవార్త :**
పాతబస్తీ మిట్టికాషేర్‌లో ఆదివారం హైదరాబాద్-సికింద్రాబాద్ నార్‌నౌల అగ్రవాల్ సమితి సమావేశం ఆదివారం సమితి అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్ ఆధ్వర్యంలో జరిగింది.జూలై నెలలో సమితి ఆధ్వర్యంలో జరగనున్న గౌరవ యాత్రకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు.ఈ సమావేశంలో సమితి అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్,ప్రతినిధులు రవీందర్ అగర్వాల్, రాజేష్ అగర్వాల్,జితేంద్ర అగర్వాల్,కపిల్ జైన్,విశాల్ బన్సల్,అనూప్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మిస్ ఇండియా తెలంగాణ ఊర్మిళ చౌహాన్ ఇతర మోడల్స్



రక్తదానం చేస్తున్న దృశ్యం

## గురుస్వామి సతీష్‌నాయర్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

**కేశంపేట, మార్చి 10, ప్రభాతవార్త** సతీష్ నాయర్ గురుస్వామి జ్ఞాపకార్థంగా మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆమనగల్ లైన్స్ క్లబ్ కేశంపేట అయ్యప్పసేవాసమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వ హించారు. గురుస్వామి మీద ఉన్న అభిమానంతో 51 మంది రక్తదాన చేశారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెంబర్స్ అంజిరెడ్డి రెడ్‌క్రాస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలంగౌడ్ సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్‌గౌడ్, మాజీ ఎంపిపి విశ్వనాథం మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి నాయకులు పాండుగౌడ్ సంతోష్‌గౌడ్ మఠం శేఖర్ తిరుమల్ గౌడ్ శ్రీకాంత్‌రెడ్డి రమేష్ మహేష్ అమేశ్ సాయికుమార్ యుగేందర్ యాదయ్య రాజేందర్ వీరేష్ శేఖర్‌గౌడ్ అయ్యప్ప సేవాసమితి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత



వెంకమ్మగూడ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న ఎంపిపి దంపతులు

**నందిగామ, మార్చి 10, ప్రభాతవార్త** దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నందిగామ ఎంపిపి ఎం ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు అన్నారు. నందిగామ మండలం వెంకమ్మగైడ గ్రామ శివారులో ఉన్న శ్రీ బ్రహ్మారాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఆదివారం ఎంపిపి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీబ్రమరాంబికదేవి పరమశివుని కృపతో సలక సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

## వరకట్న వేధింపులు భరించలేక గృహిణి ఆత్మహత్య

**మొయినాబాద్, మార్చి 10, ప్రభాతవార్త** వరకట్న వేధింపులు భరించలేక ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మొయినాబాద్ మండలం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నందనవన గ్రామం సరూర్నగర్ మండలం రంగారెడ్డి జిల్లాకు చెందిన భీమమ్మకు ఇద్దరు కూతుర్లు కొడుకు ఉన్నారు. రెండవకూతురు లావణ్య (18)కు, జిహెచ్ఎంసిలో ఆటో డ్రైవర్ గా పనిచేసే పదికోటే రవి (22)కి పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు. వీరిద్దరు చిలుకూరు గవర్నమెంట్ క్వార్టర్సులో నివాసముంటున్నారు. పెళ్లి సమయంలో కట్నం ఇవ్వలేదంటూ లావణ్యను తరచుగా మానసికంగా శారీరకంగా వేధించేవాడు. ఈ విషయాన్ని లావణ్య తల్లికి చెప్పింది. వీరికి లావణ్య తల్లి ఎన్నోమార్లు నచ్చజెప్పినా ఎలాంటి మార్పురాలేదు. ఆదివారం రవి అత్తగారైన భీమమ్మకు ఫోన్ చేసి లావణ్య నాతో గొడవ పెట్టుకుందని ఎంత చెప్పినా వినిపించుకోవడం లేదని చెప్పాడు. దాంతో గొడవ పెట్టుకోకుండా మంచిగా ఉండమని నచ్చ చెప్పారు. ఆదివారం ఉదయం ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొందని తెలిపాడు. వరకట్నవేధింపుల వల్లే తన కూతురు మృతి చెందిందని మొయినాబాద్ మండల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ధరణి సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకి..



**మొయినాబాద్, మార్చి 10, ప్రభాతవార్త** ధరణి సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులే రైతులు, ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నారు. అందులో భాగంగా మొయినాబాద్ మండలంలో వివిధ రకాల భూ సమస్యలకు సంబంధించి ధరణి దరఖాస్తులను పరిష్కరించడంలో భాగంగా మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్ ఆధ్వర్యంలో సురంగల్ తోల్కట్ట గ్రామాలకు సంబంధించిన 65 ధరణి దరఖాస్తులను నాయబ్ తహసీల్దార్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో మేడిపల్లి మోత్కుపల్లి గ్రామాలకు సంబంధించి 58 ధరణి దరఖాస్తులను ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో రైతుల సమక్షంలో పరిశీలించడం జరిగింది. ఆతరువాత రెవెన్యూ టీం సభ్యులు మోఖాపై కూడ వెళ్లి విచారణ చేయడం జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో బృందంలోని సభ్యులందరూ పాల్గొనడం జరిగిందని మొయినాబాద్ తహసీల్దార్ తెలిపారు.

## పార్క్ స్థలం కాపాడాలంటూ ధర్నా

**మేడ్చల్, మార్చి 10, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలోని సాయిశ్రీ వెంచర్‌లోని పార్క్ స్థలం కాపాడాలంటూ ప్లాట్ల యజమానులు ఆదివారం ధర్నా చేశారు. వెంచర్ ఏర్పాటు చేసిన సమయంలో కేటాయించిన పార్క్‌లోని కొంత స్థలాన్ని కబ్జా చేసి విక్రహించారని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ స్థలం కబ్జా కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాగా వెంచర్‌లోని పార్క్ స్థలాన్ని ఎవరు కబ్జా చేయలేదని, వెంచర్‌లో కేటాయించిన 1570 గజాల స్థలాన్ని పార్క్‌కు వదిలివేశామని వెంచర్ నిర్వహకులు ఈ సందర్భంగా తెలిపారు. స్థలాన్ని ఎవరు కబ్జా చేయలేదని ఆ స్థలాన్ని అందరి ఆమోదంతో మున్సిపాలిటీకి గిఫ్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

## నీలం మధుకు ఘన స్వాగతం

**పటాన్‌చెరు, మార్చి 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్‌కు ఎక్కడికి వెళ్లినా ప్రధానంగా యువత అపూర్వ స్వాగ తం పలుకుతుంది. నర్సాపూర్ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా యువకులు వందలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలుకుతున్నారు. హత్నూర మండలంలోని సాదుల్ నగర్ గ్రామంలో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు నీలం మధు పార్టీ నాయకులు, సన్నిహితులతో కలిసివెళ్లారు. గ్రామానికి చెందిన పెద్దలు, ఆలయ నిర్వాహకులు, యువకులు మధుకు అపూర్వ స్వాగతం పలికారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ వెంకట్‌రెడ్డి తదిరతులు

## క్యారమ్ పోటీలలో సీనియర్ సిటీజన్స్ సత్తా

**బోడుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యారమ్ పోటీలలో సీనియర్ సిటీజన్స్ ఉత్సాహంగా పాల్గొని తమ సత్తాను చాటారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ మద్ది యుగేందర్‌రెడ్డి, అంతర్జాతీయ క్యారమ్స్ ప్లేయర్ కే. శ్రీనివాస్ పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... సీనియర్ సిటీజన్స్ ఆటల పోటీలు నిర్వహించడం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. ఆటలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని వివరించారు. ఇలాంటి పోటీలు మరెన్నో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి. నర్సి రెడ్డి, జనరల్ సెక్రటరీ పి. రవీందర్ రెడ్డి, బొందుగుల కృష్ణ రెడ్డి, సధానంద్, సావిత్రి, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, వంగేటి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతి రథయాత్రకు ఘన స్వాగతం



ఆఖండ జ్యోతి రథయాత్రకు స్వాగతం పలికిన సుదర్శన్‌రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 10, ప్రభాత వార్త:** మహా పుణ్యక్షేత్రం శ్రీ యాదాద్రీ లక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతి రథయాత్రకు అవుశాపూర్ గ్రామంలో ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. యాదాద్రీ లక్ష్మీనర్సింహ స్వామి అఖండ జ్యోతి హైదరాబాద్ బర్కత్‌పుర యాదగిరి భవన్ నుండి యాదాద్రీ క్షేత్రానికి బయలు దేరగా ఆదివారం ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామానికి చేరుకుంది. స్వామివారి అఖండ జ్యోతి రథానికి ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి స్వాగతం పలికి పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకుని మంగళ హారతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు స్థానిక నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి, కొత్త బిక్షపతి గుప్తా, భాను ప్రకాశ్, జి. రాజశేఖర్ రెడ్డి, గుమ్మడి ప్రవీణ్, సుకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**చౌడాపూర్ మార్చి10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో ఓంకారేశ్వర స్వామి దేవాస్థానంలో నిర్వహించిన మహాశివరాత్రి ఉత్సవాల ముగింపు రోజున, శివపార్వతుల పల్లకి సేవలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా మూడు రోజులు అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించిన ఉత్సవ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దైవచింతనతోనే మానసిక ప్రశాంతత, మనోధైర్యాన్ని పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు భీం రెడ్డి, ఆలయ అర్చకులు రాజశేఖర్, పిఎసిఎస్ డైరెక్టర్ ముగులయ్య, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్, శివ శంకర్, పలువురు నాయకులు, గ్రామస్తులు, పలు గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలు అభివృద్ధి

### మాజీ సర్పంచ్ అంజప్ప



ఆత్కూర్‌లో సీసీ రొడ్డు పనులను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్

**పెద్దేముల్, మార్చి 10, ప్రబాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయనిమాజీ సర్పంచ్ అంజప్ప అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండల ఆత్కూర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 5 లక్షలతో సీసీ రొడ్డు పనులనుగ్రామస్థులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంజప్ప మాట్లాడుతూ గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోఇందిరమ్మ ఇళ్ళు, పావలవడ్డి రుణాలు, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, పించన్లు తదితర పథకాలను అమలు చేయడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం సిఎం రేవంత్‌రెడ్డి సర్కార్ హయంలో ఆరు గ్యారేంటీలలో రెండు పథకాలను అమలు చేయడం జరిగిందని, మిగతా నాలుగు హామీలను కూడా నేరవేర్చడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు జనగామ నర్సిములు, బంటు బాలప్ప, జనార్ధన్, పరమటి వెంకటప్ప, తలారి గోరెప్ప తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో స్వామి అఖండజ్యోతి యాత్రకు స్వాగతం పలుకుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, నాయకులు

## శ్రీలక్ష్మినరసింహాస్వామి 30వ అఖండజ్యోతి యాత్ర

### ప్రజాప్రతినిధులు, నాయకుల స్వాగతం

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మినరసింహాస్వామి 30వ అఖండ జ్యోతి యాత్రకు ఘట్‌కేసర్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈనెల 8న హైదరాబాద్ బర్కత్‌పురలోని యాదగిరిభవన్ నుండి బయలుదేరిన స్వామి శోభాయాత్ర సోమవారం యాదాద్రికి చేరుకోనుంది. రథంపై పన్నెండు అడుగుల ఎత్తులో స్వామి, అమ్మవార్ల ప్రతిమలతో దేదీప్యమానంగా దీపకాంతులతో, సర్వాంగసుందరంగా అలంకరించిన దివ్య పుష్ప రథంపై ఊరేగిస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయస్వామి దేవాలయం వద్ద యాత్రకు శనివారం స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాత్రి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎదులాబాద్ రోడ్డులో మహంకాళీ దేవాలయం వద్ద యాత్ర నిర్వహకులు బస చేశారు. ఆదివారం ఉదయం దేవాలయం నుంచి ప్రారంభమైన యాత్ర అర్చకుల వేదమంత్రాలు, శ్రీసూక్త పారాయణంతో రహదారిపై సాగగా మహిళలు మంగళనీరజనాలను అర్పిస్తూ కొబ్బరికాయలు కొట్టి దర్శించుకోగా వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్‌తో పాటు పలువురు నాయకులు యాత్రలో పాల్గొని పూజలు చేసి జాతీయరహదారి వరకు వెళ్లి వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో యాత్ర ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మారం లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, నాయకులు పాటి మహిపాల్‌రెడ్డి, రొడ్డ యాదగిరి, ముడబొయిన సంజీవ, పొత్కని మల్లికార్జునరాజు, కడుపొల్ల రాజు, తోక రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాలు రాజ్యాధికారం దిశగా ముందుకుసాగాలి

### అంటరానితనం నిర్మూలనకు అంబేద్కర్ కృషి: వరలక్ష్మి



ఘట్‌కేసర్‌లో అంబేద్కర్‌కు నివాళులు అర్పించి రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న చౌదరిగూడ మాజీ సర్పంచ్ వరలక్ష్మి నర్సింహ్మ

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:** సమాజంలో అంటరానితనం, సామాజిక అణిచివేత నిర్మూలనకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని చౌదరిగూడ మాజీ సర్పంచ్ నక్క వరలక్ష్మి నర్సింహ్మ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 152వ వారం నిత్యపూల కార్యక్రమం నిర్వహించారు. మేడ్చల్ జిల్లా పిబిఐ కన్వీనర్ ఎం. అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చౌదరిగూడ మాజీ సర్పంచ్ నక్క వరలక్ష్మి నర్సింహ్మ ముఖ్యఅతిధిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే రిజర్వేషన్ల ద్వారా బడుగు, బలహీనవర్గాలకు పదవులు సిద్దిస్తున్నాయని తాను ఎస్సీ రిజర్వేషన్‌తో సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించానని తెలిపారు. సమాజంలో అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు బిఆర్. అంబేద్కర్ కృషి చేశారని ప్రజలకు ఓటుపై చైతన్యం రావాల్సిన అవసరముందన్నారు. దళితులపై దాడులను అరికట్టాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ పీఠికపై అందరి చేత అరుణ్‌కుమార్ ప్రమాణం చేయించి రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ మహిళా లోకానికి చేసిన సేవలను భరత్‌కుమార్ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేకల దాసు, ప్రధాన కార్యదర్శి ఇరిటం శ్రీని వాస్, మాజీ వార్డుసభ్యులు పసుమాల భాల్‌రాజ్, చిలుగూరి ఆనంద్, నాయకులు ఎం. నర్సింగ్‌రావు, కె. నర్సింగ్‌రావు, బండారు రాందాస్, నారాయణ, అశోక్ గౌడ్, రాజేశ్‌కుమార్, తుడుం శ్యామ్, నక్క సాయి, కె. సత్యం, సంజయ్, వెంకటేశ్వర్లు, విష్ణు, సచిన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శీనన్న జన్మదిన వేడుకలు

### తమ్మునితో కలిసి కేక్‌కట్ చేయించిన ఎమ్మెల్యే



తమ్మునికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, మార్చి 10, ప్రభాతవార్త:** తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహార్‌రెడ్డి సోదరుడు ఆర్‌బీఓఎల్ సీఈఓ బుయ్యాని శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు తాండూరులో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి తమ్మునితో కలిసి కేక్‌కట్ చేశారు. కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా శీనన్నకు ఆయన అభిమానులు, పలువురు నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల తాకిడితో ఆయన నివాసం సందడిగా మారింది. మరోవైపు పలువురు నేతలు, అభిమానులు పట్టణంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిభిరాన్ని ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ప్రారంభించారు. రక్తదానం చేసిన యువకులను, నేతలను ఎమ్మెల్యే అభినందించారు. అదేవిదంగా శీనన్న జన్మదినాన్ని పురష్కరించుకొని నేతలు జిల్లా అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మరోవైపు పలువురు నేతలు పట్టణంలోని బాలికల వసతి గృహంలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు.

## నేడు మండల సర్వసభ్యసమావేశం

**ధారూర్, మార్చి 10, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో సోమవారం ఉదయం 1.30 గంటలకు ఎంపిపి విజయలక్ష్మి హన్మంత్‌రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుతుందని ఎంపిడి వో నర్సింహులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మం డలంలోని అన్ని శాఖల అధికారులు శాఖలవారీగా నివేదికలతో హాజరుకావాలన్నారు. అలాగే మండలంలోని అందరూ ఎంపిటిసిలు జెడ్పిటిసిలు కో ఆప్షన్ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావా లని ఆయన కోరారు.



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

## మహిళ మహోన్నతమైన శక్తి

**కీసర, మార్చి10, ప్రభాతవార్త:** మహిళ మహోన్నతమైన శక్తి అని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం దమ్మా యిగూడ మున్సిపాలిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ శక్తి ముందు ఏ శక్తి అయినా దిగదుడిపే అన్నారు. భూ మాతకున్నంత ఓర్పు మహిళలకు ఉంటుందన్నారు. ప్రతి కుటుంబం ఎదుగుదలలో ఆ ఇంటి స్త్రీ పాత్ర ప్రముఖంగా కన్పిస్తుందన్నారు. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ప్రపంచ ఆర్దిక పురోభివృద్దిలో మహిళల పాత్ర గణనీయమన్నారు. మహిళామణులు ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పేరు ప్రఖ్యాతలు సాధించిన మహిళలను స్ఫూర్తిగా తీసుకుని ఉక్కు మహిళలుగా ఎదగాలన్నారు. కుటుంబమైనా, దేశమైనా ఆర్దికంగా, సామాజికంగా ఇంకా బలపడాలంటే మహిళలు అన్ని రంగాల్లో ఇంకా ఉద్భతంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందరద్భంగా మహిళా సోదరీమణులకు అందరికి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యాక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ గోగుల సరిత వెంకటేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోల్ల లక్ష్మి, ఏ బ్లాక్ అధ్యక్షురాలు బద్దినేని అనంత లక్ష్మి, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు రామారావు, ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వరగంటి వెంకటేష్, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుమేష్, కౌన్సిలర్ శ్రీలత, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేరుగు సునీత, మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ ఎస్టీ మోర్చ అధ్యక్షులుగా కె.సుధాకర్‌నాయక్ నియామకం



మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ ఎస్టీ మోర్చ అధ్యక్షులుగా కె.సుధాకర్‌నాయక్ నియామకంను నియమించిన జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి, పాల్గొన్న పార్టీ నాయకులు

**శామీర్‌పేట, మార్చి 10, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ ఎస్టీ మోర్చ అధ్యక్షులుగ కె. సుధాకర్‌నాయక్ (లింగాపూర్‌తండ) నియమితులయ్యారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని లింగాపూర్ తండ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, గతంలో బిజెపిలో, ఎస్టీమోర్చలో పలు పదవులు నిర్వహించిన కె. సుధాకర్‌నాయక్‌ను జిల్లా బిజెపి ఎస్టీమోర్చ అధ్యక్షులుగా మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి ఆయనను నియమించారు. జిల్లాలో బిజెపి బలోపేతానికి, ఎస్టీమోర్చను మరింత పటిష్టపర్చటానికి జిల్లా ఎస్టీమోర్చ అధ్యక్షులుగా సుధాకర్‌నాయక్‌ను నియమించినట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డి తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సంద్భంగ మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ గెలుపునకు కృషి చేయాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్టీమో ర్చ అధ్యక్షులుగ నియమితులైన కె. సుధాకర్‌నాయక్‌ను బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, మాజీ వైస్‌ఎంపిపి వి. హృదయ్‌కుమార్, పార్టీ నాయకులు జగన్‌గౌడ్, నరేందర్‌గౌడ్, కైర యాదగిరి, శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొని కె. సుధాకర్‌నాయక్‌ను అభినందించారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా బిజెపి ఎస్టీమోర్చ నూతన అధ్యక్షులుగ నియమితులైన కె. సుధాకర్‌నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎస్టీ మోర్చ అధ్యక్ష బాధ్యత అప్పగించినందుకు జిల్లా బిజెపి అధ్యక్షులు పి. విక్రమ్‌రెడ్డికి దన్యవాదాలు తెలిపారు. బిజెపి పటిష్టతకు, ఎస్టీమోర్చ బలోపేతంకు అందరి నాయకుల సహకారంతో కలిసి పనిచేస్తానని కె. సుధాకర్‌నాయక్ తెలిపారు. తనకు సహకరిస్తున్న బిజెపి నాయకులందరికి ఆయన దన్యవాదాలు తెలియజేశారు.

## వైభవంగా శ్రీ వీరబద్రేశ్వరస్వామి రథోత్సవం

**పూడూరు, మార్చి 10, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని కంకల్ గ్రామంలో వెలసిన శ్రీ వీరబద్రేశ్వరస్వామి రథోత్సవ కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఉదయం 5గంటలకు ప్రారంభమైన ఈరథోత్సవం మధ్యాహ్నం ఒంటిగంటకు ముగిసింది. శ్రీ స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు భారీఎత్తున పాల్గొని పోటీపడ్డారు. వీరబద్రేశ్వర ఆలయంనుండి ప్రారంభమైన రథోత్సవం స్థానిక పంచాయతీ కార్యాలయం, అంగడి బజార్, బస్టాండ్ మీదుగా గ్రామంలోని వీధులన్ని కలియతిరుగుతూ బాజాభజంత్రీలు ,డప్పుచప్పుళ్ల, భజన, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరు చివరలోఉన్న మల్లన్నగుడి వద్దకు వెళ్లివచ్చింది. గడప గడపకు దర్శనమిస్తున్న శ్రీ వీరబద్రేశ్వరస్వామి వారికి భక్తులు దండకాలువేస్తూ కొబ్బరి, గుమ్మడి కాయలు కొడుతూ, పూలు చల్లుతూ, మంచినీటితో శాకలుపెడుతూ స్వాగతం పలికారు. దీంతో గ్రామంఅంతా శివనామ స్మరణతో మార్మోగింది. ఆలయంలో కంకల్, పూ దుగుర్తి, కడ్మూరు, పెద్ద ఉమ్మెంతాల్, సిరిగాయపల్లి, చింతల్‌పల్లి, మంచ న్‌పల్లి తదితర గ్రామాల భజన బృం ధాలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపిం చా రు. పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమా లు చేపట్టగా. పూజారి కుమారస్వామి భక్తులకు తీర్థ ప్రసాధాలు అందజేశారు.

## నేటి నుంచి జిల్లాలో లెప్రసి సర్వే

**కొడంగల్, మార్చి 10ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న (లెప్రసి కేస్‌డిటెక్షన్ క్యాంపేయిన్) లెప్రసి సర్వే వికారాబాద్ జిల్లాలో సర్వే నిర్వహించడం జరుగుతుందని లెప్రసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీంద్రయాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు జిల్లాలో ఈనెల 11 నుంచి 24వ తేది వరకు 13 రోజుల పాటు సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 720 మంది ఆశా కార్యకర్తలు ఉన్నారని వారంతా ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి ప్రతిరోజు 25 ఇళ్ళలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో స్పర్షలేని తెల్లమచ్చలను ఇతర వాటిని పరిశీలించి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు తెలియజేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

### ఫెర్టిలిటీ సెంటర్ పునఃప్రారంభం

కరీంనగర్‌లోనితమ ఫెర్టిలిటీ సెంటర్ ఫెర్టీ9 తిరిగి ప్రారంభించింది. దీంతోపాటుగా నగరంలో సమగ్ర సంతానోత్పత్తి పరిష్కారాల కోసం మొట్టమొదటిసారిగా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసింది. ఐవిఎఫ్ కన్సల్టెంట్ డాక్టర్ నాయని ఇంజమూరి మాట్లాడుతూ శ్రేష్ఠతకోసం తమ తిరుగులేని అన్వేషణలో ప్రతి వ్యక్తి మాతృత్వపు ప్రయాణానికి సహకరించడాన్ని గౌరవంగా భావిస్తున్నామన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## అభివృద్ధి కొరకు వెనుకడుగు వేసేది లేదు

### మున్సిపల్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా

### -ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొత్తూర్, మార్చి 10, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపల్ అభివృద్ధి కొరకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ పురపాలికలో పాత మెయిన్ రోడ్డు నుండి పెంజర్ల బైపాస్ వరకు నూతనంగా వేసి సీసీ రోడ్డును స్థానిక నాయకులు జె.సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్‌తో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....సామాన్యులకు ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస పార్టీ అని అన్నారు. అందులో భాగంగానే కొత్తూర్ మున్సిపల్ అభివృద్ధి కొరకు తను నిరంతరం కృషి చేస్తానన్నారు.గత మూడు సంవత్సరాలుగా కొత్తూర్ మున్సిపల్‌కి మిషన్ భగీరథ మంచినీళ్ల రాక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. స్థానిక నాయకులు దేవేందర్‌ముదిరాజ్, సుదర్శన్‌గౌడ్ తన దృష్టికి తేవడంతో వెంటనే స్పందించిపై అధికారులతో మాట్లాడి మంచినీటి సరఫరాను తీసుకురావడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధి కొరకు పార్టీల కతీతంగా అభివృద్ధికి సహకరించాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు.

## అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి



ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**కొత్తూర్, మార్చి 10, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో గల అత్యంత మహిమాన్వితమైన అనంతపద్మనాభ స్వామి ఆల యంలో రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న వంశీచంద్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వంశీచందర్‌రెడ్డి దంపతులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో వంశీచందర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను శాలువాలతో సన్మానించారు. ఆలయ చైర్‌పర్సన్ బెజవాడ అనితారెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎంపీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ దేశాల అంజమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచులు అంబటి ప్రభాకర్, రాందాస్‌నాయక్, మామిడి సిద్ధార్థరెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు దయానంద్‌గుప్తా, రమేష్, కుమ్మరి రమేష్, నందిగామ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిమ్మాపూర్ మహేందర్, ఎర్రోళ్ల జగన్, రవికుమార్‌గుప్తా, యువనాయకుడు నవీన్‌చారి, మాజీ కోఆప్షన్ సభ్యులు లింగారం సురేష్‌గౌడ్, రాజు, నరసింహ, సిద్దుగౌడ్, చింతసాయితేజశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## వక్ఫ్‌బోర్డు చైర్మెన్‌ను సన్మానించిన కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు



సన్మానించిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు

**కొడంగల్,మార్చి 10ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్ర వక్స్‌బోర్డు చైర్మెన్‌గా నియమితులైన సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ,రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ ముజీబుద్దిన్‌లను కాంగ్రెస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆసిఫ్‌ఖాన్ సన్మానించారు.ఆదివారం వక్స్‌బోర్డు చైర్మెన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో సన్మానించారు.అలాగే రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ ముజీబుద్దిన్‌ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్నదని,గతంలో ఏ ప్రభుత్వం మైనార్టీల పట్టించుకున్న పాపాన పోలేదని,అలాంటిది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మైనార్టీల అభ్యున్నతికి కృసి చేస్తున్నట్లు తెలిపారు.

## 2008, డిఎస్సీ,డిఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయండి

### స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కలిసి మెమోరాండం అందజేత

**కోట్‌పల్లి,మార్చి 10, ప్రభాతవార్త;** గతంలో డిఎడ్ 2007,2009, ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు 2008, డీఎస్సీలో వెలువడిన నోటిఫికేషన్‌లో అవకాశంఇవ్వాలని అప్పటి ప్రభుత్వాని కోరారు. కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు 2008, డిఎస్సీలో అవకాశం ఇవ్వలేదు దింతో కొంత మంది ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులు కోర్టును అశ్రయించారు. ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు, ప్రైవేట్ డిఎడ్అభ్యర్థులకు అకాడమీక్‌లో 21, రోజులు తక్కువ ఉండటంతో అవకాశం ఇవ్వ లేక పోయారు. దింతో అభ్యర్థులు కోర్టును అశ్రయించి కోర్టు ఆర్డర్ ద్వారా 2008, డీఎస్సీలో కొంత మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 2008 డిఎస్సీలో సెలక్షన్ లిస్టులో, మెరిట్ లీస్టులో పేర్లు ఉన్నాయి. సర్టిఫికేట్ వేరిపికేషన్‌కుడా చేశారు. కానీ ప్రైవేటు డిఎడ్, అభ్యర్థులకు కోర్టు ద్వారా సెలక్షన్ అయిన అభ్యర్థులను విత్‌ఓల్డ్‌లో పెట్టారు. దింతో కోర్టు ఆర్డర్ ఇచ్చిన అప్పటి ప్రభుత్వంపట్టించుకోలేదని మాకు తీవ్ర అన్యాయం జరిగిందని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వికారాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న ప్రసాద్‌కుమార్‌ను కుడా కలిసి వివరించారు.దింతో అప్పటి విద్యాశాఖ మంత్రి డొక్క మాణిక్ వరప్రసాద్‌ను కుడా కలిసి మాకు న్యాయం చేయాలని కోరారు. దింతో అయన సానుకులంగా స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తామని అభ్యర్థులకు హామీ ఇచ్చారు.

# పజా శ్రేయస్సే లక్ష్యం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం**



ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని పూలమాలతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

**షాద్‌నగర్, మార్చి 10, (ప్రభాతవార్త) :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని, నిర్విరంగా ప్రజలకు సేవ చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుంటారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డికి పాలమూరు ఎంపీ టికెట్ రావడంతో ఆదివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, కేశంపేట జడ్పీటీసీ తాండ్రవిశాల శ్రవణ్‌రెడ్డి, పీసీసీ సభ్యులు బాబర్‌ఖాన్, కార్మిక నాయకుడు రఘు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... నిజాయితీపరుడు, సమర్థులు, మేధావి అయినటువంటి చల్లా వంశీచంద్‌రెడ్డికి పాలమూరు ఎంపీ టికెట్ కేటాయించడం పట్ల చాలా సంతోషంగా ఉందని, ఇందుకు సహకరించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అధినేత సోనియాగాంధీ, జాతీయ నాయకులు రాహుల్‌గాంధీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో సహితం విజయ ధుంధుభి మోగిస్తామన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ చేరికలు ఉంటాయని, అందరు కలిసి మెలిసి పనిచేయాలన్నారు. పార్టీ తీసుకువస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై ఉందని, ఇప్పటికే మండలాల వారిగా ఆయా మండలాల పార్టీ అధ్యక్షులకు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. ఎవరు ఊహించని మెజార్టీ సాధిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

### గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తాను

### ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పాలమూరు అభ్యర్థిగా తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానని ఆయన అన్నారు. పాలమూరు పార్లమెంట్ పరిధిలోని 7 మంది ఎమ్మె ల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్య కర్తలు ప్రతి ఒక్కరి సహాకారం తనకు పుష్కలంగా ఉందని, వారి అండతో భారీ మెజార్టీతో గెలుపొందుతా నని ఆయన అన్నారు. పాలమూరు జిల్లా వాసులు కష్టాలు పార్లమెంట్‌లో వినిపిస్తానని, ప్రజా సమస్యలు తీర్చుతానని అన్నారు. నాపై నమ్మకంతో పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన ఏఐసీసీ అధిష్టానానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాని ఆయన తెలిపారు. గత పాలకుల పాలనలో పాలమూరుకు పూర్తిగా అన్యాయం జరిగిందని, ఇక్కడి ప్రజలు తాగునీటికి, సాగు నీటికి నానా ఇబ్బందులు పడ్డారని, ఆ సమస్యల పరిషారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ పట్టణ అధ్య క్షుడు చెన్నయ్య, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నందిగామ మం డల అధ్యక్షుడు జంగ నర్సింహ్మా, చౌదరిగూడ మండల అధ్యక్షుడు రాజు, కేశంపేట మండల అధ్యక్షుడు వీరేషం, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ

## సాయిరెడ్డిగూడలో బండలాగుడు పోటీలు

**షాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :** షాబాద్ మండల పరిధిలోని లింగారెడ్డి గూడ గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన సాయిరెడ్డిగూడ గ్రామంలో బండలాగుడు పోటీలు ఆదివారం ప్రారంభించారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని గత రెండు రోజులుగా మల్లన్నస్వామి ఉత్సవాలు కన్నులపండువగా నిర్వహించారు. ఆదివారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. బండరాయి పోటీల్లో ప్రథమ బహుమతి రూ.70వేలు సుంకి సురేందర్‌రెడ్డి సూర్యపేట, ద్వితీయ బహుమతి రూ.60వేలు కుర్వ కరెప్ప కర్నూల్‌కు అందజేశారు. గ్రామస్థులు లవకుశ వీధి నాటకంను ప్రదర్శించారు.అదేవిధంగా సాయిరెడ్డిగూడలో మల్లన్న స్వామికి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి బండలాగుడు పోటీల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లజంగం, సతీష్‌చారి, భాస్కర్‌చారి, రాజుగౌడ్, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన వీర వనిత సావిత్రిభాయి పూలే

### గూడూరు శ్రీనివాస్‌రెడ్డి

**కడ్తాల్,మార్చి 10 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయ్ పూలె వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి సావిత్రిబాయ్ పూలె ఆశయాలను కొనసాగించాలని కోరుతూ నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి జిల్లా ఎంపిటిసి ఫోరమ్ గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనను వ్యతిరేకించి మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప వీరవనిత సావిత్రిభాయిపూలే అన్నారు. సావిత్రిభాయి పూలె మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఉండి సామాజిక సాంఘిక దురాచారాలను రూపుమాపిన గొప్ప వీరవనిత అన్నారు. మహిళా విద్యను ప్రోత్సహించి పురుషులతో సమానంగా విద్యలో రాణించాలని సేవ చేశారని కొనియాడారు. ఈ దేశంలో ఆడవారు చదువుకు దూరంగా ఉంటూ వంటిళ్లకు మాత్రమే పరిమితం చేసిన బానిస సంకెళ్ల నుండి వారిని విముక్తి చేసిన వీరనారి అన్నారు. అలాగే మహిళల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కూడా సమాజం పట్లగాని, చదువు విషయంలో గాని వెనకబడ్డ అధికారంలోకి నెట్టివేయబడ్డ ఎంతో మంది స్త్రీలకు చదువు నేర్పిన చదువుల తల్లి అని వారు తెలిపారు. సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి, అణగారిన వర్గాల్లో విద్యావ్యాప్తికి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిభాయిపూలె అని గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో స్త్రీలు ఆమెను స్పూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ఎంపిపి కమ్లి మొత్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, నాయకులు భాస్కర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, జాంగిర్ అలీ, కడారి రమేష్, క్యామ రాజేష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఇమ్రాన్‌బాబా, సత్యం, భరత్ యాదవ్, రమేష్ నాయక్, మొత్యానాయక్, ప్రవీణ్‌గౌడ్, మహేష్, నరేష్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కుస్తీపోటీల్లో గెలుపొందిన పహిల్వాన్లు వీరే



**బషీరాబాద్,మార్చి 10 ప్రభాతవార్త :** మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రతియేటా మహాదేవలింగేశ్వర ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. ఈకుస్తీ పోటీల్లో అంతర్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో పహిల్వాన్లు పాల్గొన్నారు. ప్రతియేటా మాదిరిగానే ఈ సంవత్సరం నిర్వహించిన కుస్తీపోటీల్లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇద్దరు పహిల్వాన్‌లు విజేతలుగా నిలిచారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తాండూర్ డిఎస్పీ పాల్గొన్నారు. కుస్తీపోటీల్లో గెలుపొందిన పహిల్వాన్లకు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కుస్తీపోటీల్లో తలపడిన మొదటి విజేతగా అళంద్ తాలుక హలంగా గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కామ్లేకు 10 తులాల వెండి కడియం రెండవ విజేతగా సెడం తాలుక సెట్టిహుండా గ్రామానికి చెందిన మహేష్‌కు 5 తులాల వెండి కడియంను డీఎస్పీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు గ్రామపెద్దలు బషీరాబాద్ ఎస్‌ఐ రమేష్ తాండూర్ గ్రామీణ సీఐ అశోక్‌కుమార్ పెద్దముల్ ఎస్‌ఐ గిరి పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ ఏకగ్రీవం

**కేశంపేట,మార్చి 10ప్రభాతవార్త** కేశంపేట మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేశంపేట మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద స్వామి ఆలయం వద్ద ఆదివారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌవర అధ్యక్షులుగా కాశయాదయ్యాచారి అధ్యక్షులుగా దిదియాల భాస్కరాచారి, ఉపఅధ్యక్షులుగా కాసోజు నాగరాజు ప్రధానకార్యదర్శిగా కాసోజు దశరథ చారి కోశాధికారిగా కాసోజు కర్ణాకర్ చారి సలహాదారుగా దిదియాల రాజు చారి ప్రచారకార్యదర్శిగా గిరిచారి నవీన్‌చారి కిరణ్‌చారి మహేష్ చారి రాఘవేందర్‌చారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



వంశీచంద్‌రెడ్డిని సన్మానిస్తున్న మైనార్టీ నాయకుడు ఎం.డి.ఇబ్రహీం

## ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డిని సన్మానించిన మైనార్టీ నేత

**షాద్‌నగర్, మార్చి 10, (ప్రభాతవార్త) :** పాలమూరు పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికైన చల్లా వంశీచంద్‌రెడ్డి ఆదివారం షాద్‌నగర్‌కు రావడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మైనార్టీ నేత ఎం.డి.ఇబ్రహీం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎం.డి.ఇబ్రహీం మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వంశీచంద్‌రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించి తీరుతామని ఆయన దీమా వ్యక్తం చేశారు. మంచి మనసున్న నాయకుడు వంశీచంద్‌రెడ్డి ఎంపీగా గెలుపొందితే ఉమ్మడి పాలమూరు సమస్యలను ఢిల్లీ పార్లమెంట్‌లో వినిపించి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వంశీచంద్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు ముందుకు వచ్చి గ్రామీణ స్థాయిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కోలుకోవాలంటూ పూజలు

**కొడంగల్,మార్చి 10ప్రభాతవార్త** తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



కొడంగల్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సోదరుడు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆదివారం కొడంగల్‌లో కాంగ్రెస్ నాయకులు సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము అద్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని శ్రీమహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణంలోని చర్చి,మసీదులో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.ఈ సందర్బంగా పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము మాట్లాడుతు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో మళ్ళీ ప్రజలకు సేవలు అందించాలని సర్వమత ప్రార్దనలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు పట్టణ కార్యదర్శి రమేష్,కృష్ణంరాజు,సాయిలు,అశోక్, వెంకటేష్,బాబు,దస్తప్ప,ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులున్నారు.

## కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం

**కేశంపేట,మార్చి 10ప్రభాతవార్త** సుప్రసిద్ద శైవక్షేత్రమైన కొలిచే భక్తులకు కొంగుబంగారమై విరజిల్లుతున్న కాకునూరు సమీపంలో త్రివేణి సంగమంగా పిలువబడుతున్న మహిమలుగల శ్రీమహాలింగేశ్వర స్వామిగా పిలువడుతున్న శివపార్వతుల కల్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవంలో తాళ్లకృష్ణ గౌడ్ కీర్తన గట్ల శివకుమార్‌రెడ్డి సౌజన్య యారం శ్రీకాంత్ కుసుమ నవీన్ శ్రీదేవి గట్ల వెంకట్రాంరెడ్డి రోజా సాయిచారి మధుప్రియ గోకు సతీష్‌కుఆర్ అనిత కొప్పునూరు సోమశేఖర్ శ్రీదేవి తాళ్ల శశిధర్‌గౌడ్, లహరి మోటే మహిపాల్‌రెడ్డి లక్ష్మీ వనజ వెంకటయ్య గౌడ్ జయమ్మ దంపతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో పార్టీలో చేరిన సీనియర్ నాయకుడు బాల్‌రెడ్డి

**నవాబుపేట ,మార్చి 10ప్రభాతవార్త** అధికారపార్టీ కాంగ్రెస్‌లోకి వలసలు జోరందుకున్నాయి. ఆదివారం పులుమామిడి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సోమన్నోళ్ల బాల్‌రెడ్డి ఆదివారం నియోజకవర్గం ఇన్‌చార్జి భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య చిట్టిగిద్ద ఎంసిసిటి ఎక్కబాల్ మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఘట్‌కేసర్ జడ్పీజిహెచ్ఎస్‌లో 2003-04 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థినులు అందరూ ఒకచోట చేరి కలుసుకున్నారు. ఎస్ఎస్‌సీ పూర్తి చేసి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థినులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విధ్యాభోధన చేసిన ఉపాధ్యాయురాళ్లను ఆహ్వానించి శాలువా, పూలదండలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పాఠశాల రోజుల నాటి అనుభవాలను, మధుర స్మృతులను వారు నెమరు వేసుకున్నారు. టీచర్లు చెప్పిన విధ్యాబుద్దులు, మందలించిన మాటలను ఒకరికొకరు గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఉపాధ్యాయురాళ్లు ప్రతిభ, శోభారాణి, విజయలక్ష్మి, సూర్యప్రభ, లక్ష్మినర్సమ్మ, అరుణ, సబితలను సన్మానించి ఆశీస్సులు పొందారు. పూర్వవిద్యార్థినులు అశ్విని, మమత, నవనీత, లక్ష్మిభవాని, చంద్రరేఖ, స్రవంతి, సంధ్యారాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెడికల్ స్టాఫ్ తాత్కాలిక మెరిట్ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

### డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త**

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) పథకం కింద జిల్లా వ్యాప్తంగ కాంట్రాక్టు పద్దతిన చేసిన మెడికల్ స్టాఫ్ ఖాళీల భర్తీ అభ్యర్థుల ఎంపిక జాబితాను జిల్లా కలెక్టరేట్ వెబ్‌సైట్‌లో పెట్టటం జరిగిందని మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి పేర్కొన్నారు. తాత్కాలిక మెరిట్ జాబితా ప్రదర్శనపై ఈనెల 11అభ్యంతరాలు స్వీకరించటం జరుగుతుందని, ఆ తరువాత తుది జాబితా ప్రకటించి ఎంపికైన అభ్యర్థులకు 12న కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. మిగిలిన ఖాళీల భర్తీకి కూడ షెడ్యూల్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులందరు ఈ విషయంపై గమనించాలని రిక్రూట్‌మెంట్ టైమ్‌లైన్‌కు తప్పకుండ కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన జడ్పీటిసి



**కేశంపేట,మార్చి 10ప్రభాతవార్త** యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని జడ్పిటిసి విశాల శ్రవణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని కాకునూర్ గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్న మెంట్‌ను కేశంపేట మండల జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఇందులో భాగంగా క్రీడాకా రులతో కలిసి టాస్ వేసి సర్విస్ బంతిని విసిరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ కాంగ్రెస్ నాయకులు కోదూరు రాములు కరుణాకర్‌రెడ్డి భాస్కర్‌గౌడ్, రమేష్ రవీందర్‌గౌడ్ రాజేందర్‌రెడ్డి ప్రకాష్ గౌడ్ శ్రీధర్ నరేందర్‌రెడ్డి సమీర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ సమ్మేళనం




**మొయినాబాద్,మార్చి 10ప్రభాతవార్త** ఎంఆర్‌సీహెచ్ ఎస్ మొయినాబాద్ పాఠశాలలో పదోతరగతి కలిసి చదువుకునన విద్యార్థులు 32 సంవత్సరాల తర్వాత ఆదివారం చేవెళ్ల మండడల పరిధిలోని అంతారం సమీపంలోని ఓఫామ్ హౌస్‌లో ఒకచోట కలుసుకున్నారు. అప్యాయంగా పలకరించుకుని ఎవరెవరు ఏం చేస్తున్నారు..ఎలా ఉన్నారు పిల్లలు ఎం చదువుతున్నారు అని పలకరిచుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు బండారి ఆగిరెడ్డి దేవరశ్రీనివాస్‌రెడ్డి పగిడి మర్రి రవిబాబు రామకృష్ణ కవిత అనసూయ రవీందర్ చంద్రప్రకాష్‌గౌడ్ శివకుమార్ పాటి రాఘవేందర్‌రెడ్డి సితాలే నవీన్ కుమార్ బామిని శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సికు ఇసుక కంకర సిమెంట్ అందజేత

**తలకొండపల్లి ,మార్చి 10ప్రభాతవార్త** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆది వారం కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన సామ మౌని కృష్ణయ్య ఇంటి నిర్మాణం కొరకు గతంలో ఇటుకలు సిమెంట్ ఇసుక ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఇంటి స్లాబ్‌కు సరిపడా స్టీల్ సీకులు ఇసుక కంకర మరియు సిమెంట్‌ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వెంకటేష్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీ జాగృతి విద్యార్థి విభాగం జల్లా అధ్యక్షుడు బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ వట్టేపు కిషోర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు,

